గిరిజనాభివృద్ధిలో 'సీఎస్ఆర్' కీలకం

భద్రాచలం, జనవరి 27 డిడి9 వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్కువ శాతం మారుమూల ప్రాంతాలలో గిరిజనులు నివసిస్తూ ఉంటారని జిల్లా మరియు గిరిజనుల అభివృద్ధికి ఎస్ ఆర్ కీలక పాత్ర పోషిస్తుందని, గిరిజనుల సమస్యలు, వారి జీవనశైలి, అవసరాలపై కార్పొరేట్ సంస్థల సహకారంతో అభివృద్ధి దిశగా గిరిజన కుటుంబాలను తీసుకొని పోవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సిఎస్ఆర్ బృందం సభ్యులకు సూచించారు. మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనములో ఏర్పాటుచేసిన కార్పోరేట్ సామాజిక బాధ్యత శిఖరాగ్ర సదస్సు(సి ఎస్ ఆర్ సమ్మిట్) లో ఐటీడీఏ పీవో బి. రాహుల్ మరియు సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్టతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో నెలకొన్న సమస్యలు మరియు కావలసిన వనరుల గురించి సి ఎస్ ఆర్ బృందం సభ్యులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భౌగోళికంగా నాలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్గడ్, తెలంగాణ, మధ్యప్రదేశ్ సరిహద్దులలో ఉండటం వలన గిరిజన కుటుంబాల అభివృద్ధికి ఎంతో అణువుగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఈ జిల్లాలో గిరిజనులతో పాటు పక్క రాష్ట్రాల గుత్తి కోయ కుటుంబాలు కూడా నివసిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా గిరిజనులకు విద్యా వైద్యం గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, సన్న చిన్న కారు రైతులకు వ్యవసాయంలో మెలుకువలు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చిన్నారులకు న్యూట్రిషన్ పరంగా జాగ్రత్తలు, అంగనవాడి సెంటర్స్ఆ , పాఠశాలలు, పీహెచ్సీలు, క్రీడాకారులకు ప్రోత్సాహం, ఎస్ హెచ్ జి గ్రూపులకు అవగాహన కల్పించి వివిధ వృత్తులలో ప్రోత్సాహం అందించడం, పై చదువులకు ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే చాలావరకు అభివృద్ధి దిశగా గిరిజనులు పయనిస్తారని బృందం సభ్యులకు సూచించారు. ముఖ్యంగా ఈ జిల్లాలో అంగనవాడి భవనాల నిర్మాణం, ఉన్న అంగనవాడి భవనాలను ఆధునీకరించి న్యూట్రిషన్ బాలామృతం వంటి సామాన్లు భద్రపరుచుకునే సౌకర్యం కల్పించడం, పాఠశాలల్లో టాయిలెట్, వాష్రూమ్స్ఆ , అదనపు తరగతి గదులు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతములోని పీహెచ్సీలలో అంబులెన్స్ఆ సౌకర్యం, మెడికల్ కాలేజీలకు వాహన సౌకర్యం, గిరిజన గ్రామాలలోని ప్రతి రైతులకు ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా పంటలు వేసుకునే విధానములో అవగాహన కల్పించడం, వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్లు అందించి వారి ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించడం, నిరుద్యోగ యువతకు గ్రామాలలో సహజంగా దొరికే వనరులతో సున్నం మట్టి ఇటుకలు తయారు చేయించి జీవనోపాధి పొందడానికి కృషి చేస్తున్నామని, ఐఐటి, ట్రిబుల్ ఐటీ, నీట్ కాంపిటేటివ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు లైబ్రరీలలో బుక్స్ఆ ఏర్పాటు చేస్తున్నామని, కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించడం దానికి కంప్యూటర్ల సరఫరా, చలికాలంలో ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతిగృహాలకు షెటర్లు వేడి నీరు సరఫరా చేయడానికి సోలార్ వాటర్ హీటర్ పంపిణీ చేస్తున్నామని, అంగనవాడి సెంటర్లో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసి వివిధ రకాల కూరగాయల మొక్కలు ఆర్గానిక్తో పండించే విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ప్రైమరీ నుంచి విద్యార్థులకు ఉద్దీపకం వర్క్ఆ బుక్ నిర్వహణ ద్వారా విద్యార్థులలో చాలావరకు మార్పులు వచ్చి జిపిఎస్ పాఠశాలల్లో అడ్మిషన్ శాతం పెరిగిందని, పదవ తరగతి అయిపోయిన తర్వాత విద్యార్థులు భవిష్యత్తులో వారు జీవించడానికి కెరీర్ గైడెన్స్ఆ ద్వారా వివిధ అధికారులతో అవగాహన కల్పించి వారు అనుకున్నది సాధించే వరకు పట్టుదల పెంచుకునేలా చేస్తున్నామని, కాంపిటేటివ్ పరీక్షలకు



ప్రతి పాఠశాలలో ఐఐటి ఎన్ ఐటి ఎంబిబిఎస్ కోర్సులకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామని, గురుకుల పాఠశాలల్లో చదివి ఇతర రాష్ట్రాలలో పై చదువులు చదువుతున్న విద్యార్థులకు దాదాపు 30 మందికి లాప్టాప్ లు అందించడం జరిగిందని, గిరిజన మహిళలకు ఉపాధి పొందే విధంగా ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా ఆర్థిక సహాయం కల్పించి యూనిట్ ని సక్రమంగా నడుపుకునేలా చూస్తున్నామన్నారు. ఇక్కడ గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు, వారు తయారు చేసే నాప్కిన్లు, మన్ కీ బాత్ లో దేశ ప్రధానమంత్రి మోడీ గారు ప్రశంసించారని, నిరుద్యోగులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కింద ఐటిడిఏ ప్రాంగణంలోని వై టి సి లో వివిధ రకాల శిక్షణలో అందించే వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, గిరిజన రైతుల వ్యవసాయానికి ఇబ్బంది కలగకుండా కరెంటు బోరు మోటారు సౌకర్యం కల్పిస్తున్నామని, పోడు వ్యవసాయం చేసుకుంటున్నా రైతులకు పోడు పట్టాలు అందిస్తున్నామని అన్నారు. మౌలిక వసతుల పైన శ్రద్ధ తీసుకుంటే తప్పనిసరిగా గిరిజనులు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తారని ఆయన అన్నారు. అనంతరం ఇన్ఫోసిస్, బోస్, సింగరేణి, ఐడిఓ, యుఎస్టీ గ్లోబల్, హోప్ పర్ స్పందన, సిస్కో, మెరిటేటివ్, దేవకి ఫౌండేషన్ వివిధ కార్పొరేట్ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొని సిఎస్ఆర్ రంగంలో తమ అనుభవాలు అభిప్రాయాలను పంచుకొని, ముఖ్యంగా సమాజాభివృద్ధి, గిరిజన సంక్షేమం, స్థిరమైన అభివృద్ధి అంశాలపై సారవంతమైన చర్చలు జరిపి గిరిజనుల అభివృద్ధి కోసం త్వరలోనే ప్రణాళికల రూపొందించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. జిల్లాలోని సామాజిక అభివృద్ధికి తోడ్పడేందుకు ముందుకు వచ్చిన సి ఎస్ ఆర్ లైసెన్సీ యూనియన్ రెడ్డి, వంశీ ముత్యపు రెడ్డి, ఎగ్జిబిటర్ డైరెక్టర్ సుమంత్ వల్లాల మరియు బృందం సభ్యులను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం గిరిజన విద్యార్థినిల కోయ డాన్స్ఇ , బంజారా డాన్స్ఇ , శ్రీ సీతారామచంద్రస్వామి నృత్య రూపకం, ఇతర కళా ప్రదర్శనలను బృందం సభ్యులు తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,డిఆర్డిఏ పిడి విద్యా చందన, సిపిఓ సంజీవరావు, ఏపీవో పవర్ వేణు, డిఆర్డిఏ ఏపిఎం ప్రసాద్, ఏపీఎం త్రిగుణ, జేడీఎం హరికృష్ణ, జిపిఈఓ శ్రీనివాస్ ఐటీడీఏ, డిఆర్డిఏ, ఐకెపి మరియు ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి వసుధ ఫౌండేషన్ చేయూత

భద్రాచలం జనవరి 27 డిడి9 వార్త కిడ్నీ క్యాన్సర్ తో బాధపడుతున్న భద్రాచలం కు చెందిన రాస మల్ల అరవింద్ వైద్య చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందించింది. క్యాన్సర్ తో బాధపడుతున్న అరవింద్ కు ఆర్థిక చేయూత అందించాలని వారి కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజును కోరారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజును ఆర్థిక సాయం అందించాలని సూచించారు. ఈ నేపద్యం లో భద్రాచలంకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బి సీతారామరాజు గారి చేతుల మీదుగా రూ పదివేల చెక్కును అరవింద్ తండ్రి రాసమల్ల రాముకు అందజేశారు.

శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర కు ఆహ్వాన పత్రిక వ్యవసాయ శాఖ మాత్యుల తుమ్మల నాగేశ్వరరావు...

అశ్వరావుపేట: జనవరి 27(డిడి 9వార్త)అశ్వరావుపేట రూరల్ నారాయణపురం గ్రామంలో కొలువైన శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి 15వ వార్షిక జాతర మహోత్సవం ఆహ్వాన పత్రికను ఆదివారం తుమ్మల గారి స్వగ్రామం గండుగులపల్లి లో మంత్రి గారికి అందజేశారు . అనంతరం తుమ్మల జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. 04/02/2026 బుధవారం నుండి 08/02/26 ఆదివారం వరకు జరగబోయే తిరునాళ్లు మహోత్సవానికి మంత్రిగారిని సాదరంగా ఆహ్వానించడం జరిగింది. జాతర గురించి మాజీ డిసిసిబి డైరెక్టర్ నిర్మల పుల్లారావు గారితో కొన్ని విషయాలు చర్చించారు . మంత్రిగారు జాతరలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని సంతోషంగా స్నేహపూర్వకంగా వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. తదుపరి మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు స్వ గ్రామం అయిన తాటి సుబ్బన్న గూడెంలో ఆహ్వాన పత్రిక అందించడం జరిగినది. మాజీ ఎమ్మెల్యే మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్ రావు గారికి దమ్మపేట స్వగ్రామం లో మరియు మాజీ మండల అధ్యక్షులు బండి పుల్లారావు గారికి ఆహ్వాన పత్రికలు ఈరోజు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ నారాయణపురం సొసైటీ చైర్మన్ నిర్మల పుల్లారావు చందు వేణుగోపాల్ పత్రికా విలేకర్ మాలోతు రామారావు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉద్యోగుల మానసిక ప్రశాంతతకు వేడుకలు అవసరం-ఐటీడీఏ పీఓ రాహుల్

భద్రాచలం, జనవరి 27 (డిడి9 వార్త) నిత్యం విధి నిర్వహణలో తలమునకలయ్యే ఉద్యోగులకు ప్రత్యేక సందర్భాల్లో నిర్వహించే వేడుకలు ఎంతో మానసిక ప్రశాంతతను ఇస్తాయని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి. రాహుల్ అన్నారు. సోమవారం రాత్రి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐటీడీఏ క్యాంప్ కార్యాలయంలో 'ఎట్ హోమ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, మెజిస్ట్రేట్ శివా నాయక్ లతో కలిసి పీఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు చిన్నారుల ఆటపాటలతో క్యాంప్ కార్యాలయం పండుగ వాతావరణాన్ని తలపించింది.

క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న పీఓ

కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులతో కలిసి పీఓ రాహుల్ సరదాగా 'టగ్ ఆఫ్ వార్' (తాడు లాగుట) ఆట ఆడి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు ఆఫీసు పనులతో పాటు ఇంటి బాధ్యతలను సక్రమంగా నిర్వహించే క్రమంలో కుటుంబ సభ్యులతో గడపలేక కొంత మానసిక ఒత్తిడికి లోనవుతుంటారని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా అందరూ ఒకే కుటుంబంలా కలిసి మెలిసి గడపడం వల్ల కొత్త ఉత్తేజం లభిస్తుందని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు పీఓ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ఐటీడీఏ ఏపీఓ (జనరల్) డేవిడ్ రాజ్, ఏఓ సున్నం రాంబాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి అశోక్, ఈఈ మధుకర్, ఆర్సీఓ అరుణకుమారి, హెచ్ ఎన్ టీసీ ఉదయ్ కుమార్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, జీసీడీఓ అలివేలు మంగతాయారుతో పాటు వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు